రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను



అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY తెలుగు దినపత్రిక



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 169 | మంగళవారం | 17-03- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 169 | Tuesday | 17-03- 2026 | Price: ₹3/- | Pages: 8 |





వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ కు
ఆరు ఆస్కార్ అవార్డులు

2



## కటక్ ఆస్పత్రిలో ఘోరం

### ఐసీయూలో చెలరేగిన మంటలు

### 10మంది రోగుల దుర్మరణం

**భువనేశ్వర్, ఫిబ్రవరి16:**
ఒడిషాలోని కటక్ ఆస్పత్రి ఐసీయూలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకువెళ్లే క్రమంలో పలువురు సిబ్బందికి కూడా కాలిన గాయాలయ్యాయి. ఒడిశాలోని కటక్ సిటీ లోగల ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కటక్‌లోని ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ట్రామా కేర్ విభాగం ఐసీయూలో ఆదివారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది రోగులు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సవిÖ-క్షించారు. చికిత్స

మిగతా 2లో





# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం
- ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ శుక్లా ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని

మిగతా 2లో


## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

### తెలంగాణకు దక్కిన గౌరవమన్న బాలాచారి

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మొదటిసారిగా మంజీర రచయితల సంఘం తరపున తీర్మానం చేసిన నందిని సిధారెడ్డి గారికి కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం లభించడం తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవంగా తెలంగాణ సాహిత్య అకాడవిÖ కార్యదర్శి నామోజు

మిగతా 2లో

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

### లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా

### పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సీఎం, మంత్రులు



**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో



## కాంగ్రెస్ మోసాన్ని నిలదీస్తాం

### ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో చర్చిస్తాం

### గన్‌పార్క్ వద్ద అమరులకు కేటీఆర్ నివాళి

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని

మిగతా 2లో



## ప్రతిపక్షాల ప్రశ్నలకు సిద్ధంగా ఉండండి

### సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

### సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీఎం రేవంత్ సీరియస్

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే

మిగతా 2లో

## పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం
- అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- అమరావతిలో ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

3





## బెంగాల్ డీజీపీ, చీఫ్ సెక్రటరీల బదిలీకి ఈసీ ఆదేశాలు

### ఈసీ తీరుపై మండిపడ్డ మమతా బెనర్జీ

**న్యూఢిల్లీ, మార్చి16:**
పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన గంటల వ్యవధిలోనే కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన చర్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర డీజీపీ, చీఫ్ సెక్రటరీ సహా నలుగురు కీలక వ్యక్తులపై ఈసీ వేటు వేసింది. ఆయా పదవుల్లో కొత్తవారిని నియమించాలని ఆదేశిస్తూ బెంగాల్ ప్రభుత్వానికి లేఖ పంపింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తిని ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆ స్థానంలో దుష్యంత్ నరియాలను

మిగతా 2లో



## మూసీలో మునిగి ముగ్గురు యువకులు మృతి

### ప్రాణాలు తీసిన చేపల వేట

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
చేపల వేటకు వెళ్లి.. ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన గండిపేట జలాశయం దిగువున ఉన్న మూసి నది పరివాహక ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు, రెస్క్యూ టీం నదిలో గాలించి వారి మ[illegible]తదేహాలను సోమవారం

మిగతా 2లో

## క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

- అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్
- నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు నోటీసులు
- ఏప్రిల్ 30వరకు గడువు
- అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం
- క్యూర్ పరిధిలో హౌసింగ్ పై మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో మంత్రి పొంగులేటి సమీక్ష

3



## నాంపల్లి కోర్టులో లొంగిపోయిన సిద్దార్థరెడ్డి

### సినీనటి ప్రత్యూష మృతి కేసులో కీలక పరిణామం


3



## ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

- దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడి
- ఇంధన ట్యాంకర్ వద్ద చెలరేగిన మంటలు
- హర్మూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు పంపండి
- ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన మిత్ర దేశాలు
- సంయమనం పాటించాలన్న జపాన్

2



తరువాయి పేజీ..



## కాంగ్రెస్ మోసాన్ని నిలదీస్తాం



గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమర వీరుల స్థూపానికి బీఆరఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమర వీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్ల వుతున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతుబంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు. వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

## ప్రతిపక్షాల ప్రశ్నలకు సిద్ధంగా ఉండండి

అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన` ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. అది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

## బెంగాల్ డీజీపీ, చీఫ్ సెక్రటరీల బదిలీకి ఈసీ ఆదేశాలు

నియమించింది. మరోవైపు హోం శాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ మీనాపైనా ఈసీ వేటు వేసింది. ఈ పదవిలో ఐఏఎస్ అధికారి సంఘమిత్ర ఘోష్‌ని నియమించింది. ఇక, రాష్ట్ర డీజీపీ పీయూష్ పాండేను తొలగించి సీనియర్ ఐపీఎస్ అధికారి సిధ్ నాథ్ గుప్తాకు ఆ బాధ్యతలు అప్పగించింది. కోల్‌కతా పోలీసు కమిషనర్‌గా ఉన్న సుప్రతిమ్ సర్కార్‌ను తప్పించి.. అజయ్ కుమార్ నంద్‌ను నియమించింది. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధత కోసం చేపట్టిన సమీక్ష అనంతరం వీరిని ఆ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు ఈసీ తమ లేఖలో వెల్లడించింది. తొలగించిన అధికారులను ఎన్నికలు పూర్తయ్యేంతవరకు పోలింగ్ సంబంధిత విధుల్లోకి తీసుకోవద్దని ఈసీ ఆదేశించింది. తమ నిర్ణయాలు తక్షణమే అమలు చేయాలని, దీనిపై ఈ మధ్యాహ్నం లోగా నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించింది.అయితే, ఈసీ చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ సోమవారం సాయంత్రం వీధుల్లో ఆందోళన చేపడుతామని వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం కాస్తా రాజకీయ దుమారం రేపుతోంది. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న లెక్కింపు ఉండనుంది. ఇదిలాఉండగా ఓటర్ల జాబితా, సవరణల వంటి విషయాల్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్‌ల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం



అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్టాన్ని అభివద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్టాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆరఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆరఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆరఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆరఆరఆర్ చుట్టూ ఎమఎసఎమఈ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆరఆరఆర్, ఓఆరఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన`ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్`2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం.23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. బీఆరఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## కటక్ ఆస్పత్రిలో ఘోరం

పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అదేవిధంగా ఈ అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ తెల్లవారుజామున 2.30 నుంచి 3.00 గంటల మధ్య సమయంలో ప్రమాదం జరిగిందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. మంటలు చెలరేగగానే తాము రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఘటన సమయంలో ఐసీయూలో ఆ పక్కన ఉన్న వార్డులో మొత్తం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నారని, వారిని తరలిస్తుండగా అప్పటికే ఏడుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని, మరో ముగ్గురు తరలించే క్రమంలో మృతిచెందారిని ఐసీయూ సిబ్బంది వెల్లడించారు. ఐసీయూ నుంచి రోగులను తరలించే క్రమంలో సిబ్బందిలో కూడా 11 మంది గాయపడ్డారని తెలిపారు.

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

బాలాచారి అభిప్రాయపడ్డారు. 'నాగేటి చాలల్ల నా తెలంగాణ' పాట ద్వారా తెలంగాణ గడప గడపను చైతన్య పరిచిన నందిని సిధారెడ్డి రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులుగా తెలంగాణ సాహిత్య వికాసానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని బాలాచారి గుర్తు చేశారు. ప్రపంచం మొత్తం కరోనా కోరల్లో విలవిలలాడుతూ చావుబతుకుల మధ్య తండ్లాడుతుంటే ఒక కవిగా వేదనతో రాసిన 'అనిమేష' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించడం తెలంగాణ సాహిత్యానికి అంతర్జాతీయ గుర్తింపు లభించినట్టుగా నామోజు బాలాచారి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో నందిని సిధారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో వృద్ధురాలు

### నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ ఫొటోలతో మోసం

### ఏకంగా రూ. 87.96 లక్షలు కొట్టేసిన మోసగాళ్లు

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**

సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులతో ప్రజల వద్ద నుండి డబ్బులు లాగేస్తున్నారు. తాజాగా దేశ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫోటోలు, వీడియోలనే వాడుకుంటూ కేటుగాళ్లు రెచ్చిపోయారు. డీప్ ఫేక్ సాంకేతికతతో సృష్టించిన నకిలీ వీడియోను చూసి నిజమని నమ్మిన ఓ వృద్ధురాలు ఏకంగా రూ. 87.96 లక్షలు పోగొట్టుకున్న ఘటన మల్కాజిగిరిలో వెలుగుచూసింది. అసలేం జరిగిందన్న విషయానికి వెళితే.. బాధిత వృద్ధురాలు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తుండగా, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడుల గురించి వివరిస్తున్నట్లు ఉన్న ఒక వీడియో ఆమె కంటపడింది. అది ఏఐతో సృష్టించిన నకిలీ వీడియో అని తెలియని ఆమె, సాక్షాత్తు మంత్రి గారే చెబుతున్నారు కదా అని నమ్మి ఆ వీడియో లింక్‌ను క్లిక్ చేశారు. లింక్ క్లిక్ చేసిన వెంటనే సైబర్ కేటుగాళ్లు రంగంలోకి దిగారు. బాధితురాలికి వాట్సాప్ కాల్స్ చేసి తాము పెద్ద ట్రేడింగ్ సంస్థ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 'ట్రేడ్ యాప' అనే ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మించారు. ఇందుకోసం ఆమె ఐడీ ప్రూఫ్స్, బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకుని, ఒక యూజర్ ఐడీ, పాస్వర్డ్ క్రియేట్ చేసి ఇచ్చారు. ఇక అంతే వారి అసలైన ప్లాన్ అమలు చేశారు. మొదట నమ్మకం కలిగించడానికి కేవలం రూ. 60 వేలు ఇన్వెస్ట్ చేయించారు. ఆ తర్వాత లాభాలు వస్తున్నట్లు నకిలీ గ్రాఫిక్స్ తో స్క్రీన్ పై చూపించి.. దఫదఫాలుగా మొత్తం రూ. 87.96 లక్షలు డిపాజిట్ చేయించుకున్నారు. తన అకౌంట్‌లో భారీగా డబ్బు కనిపిస్తుండటంతో, బాధితురాలు ఆ మొత్తాన్ని విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించారు. అయితే సాంకేతిక కారణాలు చెప్తూ కేటుగాళ్లు ఆమెను అడ్డుకున్నారు. ఎంత ప్రయత్నించినా డబ్బు చేతికి రాకపోవడంతో, తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఇక బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఆ డబ్బు ఏ అకౌంట్ల లోకి వెళ్లిందో దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి అనుమానాస్పద లింక్స్ లేదా కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

## మూసీలో మునిగి ముగ్గురు యువకులు మృతి

ఉదయం ఒడ్డుకు తీసుకువచ్చారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని ఇబ్రహీంబాగ్‌కు చెందిన కార్తీక్ (25), గోవర్ధన్ (23), వెంకటేష్ (25)లు ఆదివారం మూసి నది పరివాహక ప్రాంతంలో చేపల వేటకు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో.. వారు నదిలో మునిగిపోయారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అలాగే రెస్క్యూ టీమ్‌ను సైతం అక్కడికి రప్పించారు. సాయంత్రం నుంచి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ముగ్గురు ఒకే కాలనీ వాసులు కావడంతోపాటు స్నేహితులని మృతుల బంధువులు తెలిపారు. మృతుల కుటుంబాలు గాంధీ ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరు అవుతున్నారు.




## ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

### భోజనం కోసం ఆగిన కారుపై దూసుకెళ్లిన కంటెయినర్

### ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే దుర్మరణం

**మేడ్చల్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**

రోడ్డు పక్కన భోజనం కోసం కారు ఆపడమే వారి పాలిట శాపమైంది. కంటైనర్ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. ఓఆరఆర్ పక్కన కారు నిలిపి భోజనం చేస్తున్న సమయంలో వెనుక నుంచి కంటైనర్ ఢీ కొట్టడంతో.. కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతులను మౌలాలికి చెందిన మహ్మద్ యూసుఫ్ ఖాన్ (51), కాప్రా సాకేత్‌కు చెందిన హుస్సేన్ (53)గా గుర్తించారు. మద్యం మత్తులో కంటైనర్ నడిపిన డైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన శామీర్‌పేట సమీపంలో ఔటర్ రింగ్ రోడ్ పై జరిగింది. కారు ఆపి భోజనం చేస్తున్న వారిపై ఓ కంటైనర్ వేగంగా దూసుకెళ్లడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మతి చెందారు.



## నెల్లూరు వైసిపి నేత కామిరెడ్డి అరెస్ట్

**నెల్లూరు, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
నెల్లూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, చిల్లకూరుకు చెందిన కీలక నేత కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యనారాయణ రెడ్డి ప్రయాణ సమాచారం అందుకున్న పోలీసులు, ఆయనను రేణిగుంట విమానాశ్రయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. కలవకూరు సమీపంలోని స్వర్ణముఖి నది వద్ద గతంలో జరిగిన ఒక దాడి ఘటనకు సంబంధించి నమోదైన కేసులో ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. కనది పరివాహక ప్రాంతంలో జరిగిన ఘర్షణలు, భౌతిక దాడులకు సంబంధించి నమోదైన కేసులో సత్యనారాయణ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే కేసులో పెళ్లకూరు మండల ఎంపీపీ శేఖర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లాలో బలమైన పట్టున్న కామిరెడ్డి అరెస్ట్ తో స్థానిక వైసీపీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది.

## బెంగాల్, కేరళలో బీజేపీ తొలి జాబితా విడుదల

**మమతపై పోటీకి సువేందును బరిలోకి దింపి బీజేపీ**

**కోల్‌కతా, మార్చి16:**
పశ్చిమ బెంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన మరుసటి రోజే భాజపా తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్థానమైన భవానీపుర్ నుంచి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారిని బరిలోకి దింపింది. నందిగ్రామ్ నుంచి కూడా ఆయనే పోటీ చేయనున్నారు. కోల్‌కతా నడిబొడ్డున ఉన్న భవానీపుర్ నియోజకవర్గం 2011 నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. మరోవైపు, కేరళ అసెంబ్లీ ఎన్నికలకు కూడా భాజపా 47మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నేమమ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మరో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్‌కు కూడా తొలి జాబితాలో చోటు దక్కింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై పోటీ చేసి ఓడిపోయిన నవ్య హరిదాస్‌ను భాజపా అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపింది. కేరళలో మొత్తం 140 అసెంబ్లీ సీట్లకు ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనుండగా.. పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతల్లో ఏప్రిల్ 23న 152 స్థానాలకు, 29న 142 సీట్లకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## పాతబస్తీలో అగ్నిప్రమాదం

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
హైదరాబాద్ ఫలక్‌నుమా పరిధిలోని ఫరూక్‌నగర్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక బస్‌డిపో పక్కన ఉన్న దుకాణంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. క్రమంగా అవి పక్కనున్న ఫర్నిచర్ షాపు, ఇతర దుకాణాలకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిపమాక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని మంటలు ఆర్పుతున్నారు. పక్కనే ఇండేన్ గ్యాస్ గోదాం ఉండటంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు

**వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన**

**న్యూఢిల్లీ, మార్చి16:**
వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. గహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సరఫరా చేస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అన్ని రాష్టాల్లో ఎల్పీజీ స్టాక్ ఉందని తెలిపింది. హర్మూజ్ దగ్గర భారత నౌకలన్నీ క్షేమంగానే ఉన్నాయని, శివాలిక్ నౌకలో 48 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉందని కేంద్రం వెల్లడించింది. కాగా, ఖతార్ నుండి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన 'శివాలిక' నౌక సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పూర్తిగా నిలిపి వేసింది. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు మెల్లమెల్లగా మూతపడుతున్నాయి. హాస్టల్స్ మెనూను పూర్తిగా మార్చేశాయి. కేవలం ఒక కర్రీతో సరిపెడుతున్నాయి. గ్యాస్ కొరత కారణంగా పలు దేవాలయాలు తాత్కాలికంగా ప్రసాదం తయారీని నిలిపివేశాయి. సీఎన్‌జీ బంకుల్లోనూ గ్యాస్ నిల్వలు అడుగంటుతున్నాయి. దీని కారణంగా గ్యాస్‌తో నడిచే వందలాది ఆటోలు నిలిచిపోతున్నాయి. డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు కూడా కష్టాలు తప్పటం లేదు. బుకింగ్, డెలివరీ విషయంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

## మార్చి 31 వకు తెలంగాణ అసెంబ్లీ

**20న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి**

**ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు**

**బీఏసీ సమావేశంలో నిర్ణయం**

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమియ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆరఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

**స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం**

**అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి**

**58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం**

**అమరావతిలో ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు**



**అమరావతి, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు.



రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు. గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

**అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్**

**నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు నోటీసులు**

**ఏప్రిల్ 30వరకు గడువు**

**అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం**

**క్యూర్ పరిధిలో హౌసింగ్ పై మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో మంత్రి పొంగులేటి సమీక్ష**



**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**
హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలొగ్గ వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అద్దెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్దిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతి పదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## రేపు రాష్ట్రవ్యాప్తంగా 'ఫార్మర్ కిట్స్'

**పంపిణీని ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**

**61,125 మంది రైతులకు లబ్ది**

**జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా కార్యక్రమం**

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**



రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన రైతులకు 'ఫార్మర్ కిట్స్' పంపిణీ చేసే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయం నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 489 క్లస్టర్లలో ఈ పంపిణీ జరుగుతుంది. ప్రతి క్లస్టర్‌కు 125 మంది చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61,125 మంది రైతులకు ఈ కిట్లను అందజేయడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, గుర్తింపు కోసం ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్, క్షేత్ర దర్శిని డైరీ, గుర్తింపు కార్డు, ప్రత్యేక క్యాలెండర్, టోపీ, పెన్ను మరియు చిన్న ప్యాకెట్ డైరీ వంటి వస్తువులు ఉంటాయి. సచివాలయంలో మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయా జిల్లాల్లోని రైతు వేదికలలో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రైతులకు ఈ కిట్లను పంపిణీ చేస్తారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

## నాంపల్లి కోర్టులో లొంగిపోయిన సిద్ధార్థరెడ్డి

**సినీనటి ప్రత్యూష మృతి కేసులో కీలక పరిణామం**

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**



తెలుగు రాష్టాల్లో ఒకప్పుడు సంచలనం సృష్టించిన సినీనటి ప్రత్యూష మృతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడిగా ఉన్న సిద్ధార్థ్ రెడ్డి 24 ఏళ్ల తర్వాత మీడియా ముందుకు వచ్చాడు. సుప్రీంకోర్టు తుది తీర్పు మేరకు ఆయన హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. ఈ కేసు రెండు దశాబ్దాలుగా న్యాయస్థానాల్లో కొనసాగుతోంది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తుది తీర్పుతో కేసులో మరో కీలక మలుపు తిరిగింది. నటి మరణ ఘటన తర్వాత సిద్ధార్థ్ రెడ్డి అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. చాలాకాలంగా విదేశాల్లో ఉన్న ఆయన, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో భారత్‌కు వచ్చి కోర్టులో లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం నాలుగు వారాల్లోగా లొంగిపోవాలని చెప్పడంతో, ఆ గడువు లోపే నాంపల్లి కోర్టుకు వచ్చి సమర్పణ చేశాడు. ఈ ఘటన 2002 ఫిబ్రవరి 23వ తేదీన జరిగింది. అప్పట్లో నటి ప్రత్యూష, సిద్ధార్థ్ రెడ్డి ఇద్దరూ కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన తర్వాత ఇద్దరినీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ప్రత్యూష ప్రాణాలు కోల్పోయింది. అయితే సిద్ధార్థ్ రెడ్డి చికిత్స అనంతరం కోలుకున్నారు. ఈ సంఘటన ఆ సమయంలో తెలుగు సినీ పరిశ్రమలో పెద్ద సంచలనంగా మారింది. ప్రత్యూష మతి తర్వాత ఆమె కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆమె తల్లి ఈ ఘటనపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, హత్య జరిగి ఉండొచ్చని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆమె తల్లి న్యాయపోరాటం ప్రారంభించారు. కేసును కోర్టులో కొనసాగిస్తూ నిజం బయటకు రావాలని పట్టుదలగా పోరాడారు. పోలీసుల దర్యాప్తు అనంతరం సిద్ధార్థ్‌రెడ్డిపై ఆత్మహత్యకు ప్రేరేపించినట్లుగా అభియోగాలు నమోదయ్యాయి. .

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
EDITORIAL
ఎడిటోరియల్
QUICK TODAY
quicktodaynews.com
మంగళవారం 17 మార్చి 2026


# సంపాదకీయం

## గ్యాస్ కోసం మరికొన్నాళ్లు అగచాట్లు!

దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షిల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్టె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుం టున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్లు)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరు గుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

# ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్

### ఖతార్ నుంచి గ్యాస్‌తో వచ్చిన నౌక

### భారత్‌కు దక్కనున్న భారీ ఊరట



**ముంద్రా, ఫిబ్రవరి16:** మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ భారత్‌కు ఊరటనిచ్చే వార్త అందింది. ఖతార్ నుండి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన భారీ ట్యాంకర్ 'శివాలిక', సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరాన్, అమెరికా మధ్య ఘర్షణల కారణంగా ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూసివేత ముప్పు పొంచి ఉంది. ఇరాన్ ఈ మార్గాన్ని అడ్డుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో, గల్ఫ్ దేశాల నుండి భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోతుందేమోనన్న ఆందోళన నెలకొంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'శివాలిక' నౌక సురక్షితంగా ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకోవడం భారత ఇంధన భద్రతకు సానుకూల సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. శివాలిక్ ఎల్‌పిజి ట్యాంకర్ ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ నుండి వేల టన్నుల ఎల్‌పీజీని మోసుకొచ్చింది. ఉద్రిక్తతల దృష్ట్యా భారత నావికాదళం గల్ఫ్ ప్రాంతంలో నిఘాను పెంచిన సంగతి తెలిసిందే. భారతీయ నౌకల ప్రయాణాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతాపరమైన భరోసా కల్పిస్తోంది. గుజరాత్‌లోని అదానీ ముంద్రా పోర్టులో ఈ గ్యాస్ అన్-లోడింగ్ పక్రియ ప్రారంభమైంది. ఇది దేశీయ గ్యాస్ అవసరాలకు ఎంతో కీలకం. ప్రపంచ వ్యాప్తంగా రవాణా అయ్యే చమురులో సుమారు 20 శాతం ఈ జలసంధి ద్వారానే సాగుతుంది. ఇరాన్-అమెరికా యుద్ధం వల్ల ఈ మార్గం మూసుకుపోతే అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు అంతర్జాతీయ షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గంలో ప్రయాణాన్ని నిలిపివేయగా, భారత్ మాత్రం తన వ్యూహాత్మక సంబంధాల ద్వారా సరఫరాను కొనసాగిస్తోంది.

# గవర్నర్ ప్రసంగం డొల్ల... చిత్తు కాగితంతో సమానం

### కొత్త గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిన కాంగ్రెస్

### ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేకుండా చేశారు

### మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమయ్యింది

### గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ నేతల విమర్శలు



**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగం లో అబద్దాలు పలికించారని మాజీ మంత్రి, బిఆరఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మొత్తం డొల్ల అని, చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో ఈ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్కీంల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని,ఉన్నదల్లా కాంగ్రెస్ స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు.మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు వృద్ధులు , వితంతువులు , వికలాంగుల గురించి ప్రస్తావనే తేలేదని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా సక్కగా రావడం లేదని రైతులు నిలదీస్తు న్నారని వివరించారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేము ఇచ్చామని చెప్పుకుంటున్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ తో అబద్ధం చెప్పించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పించాలని బీఆరఎస్ ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ముగిసేంత వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపామని వెల్లడించారు. అసెంబ్లీ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు చట్ట బద్దత కల్పిస్తామని కాంగ్రెస్ చెప్పిందని, అసెంబ్లీ దేవాలయం లాంటిది, దేవాలయం లాంటి అసెంబ్లీలో అబద్దాలు చెప్పారని ఆరోపించారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో అబద్దాలు చెప్పించారని, అబద్దాలు చెప్పినందుకు గవర్నర్ దేవాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధం చెప్పించిందని ఎమ్మెలేయ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారెంటీ ల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పేర్కొన్నారు. మొదటి వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా అవుతుంది. ఇచ్చిన హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఉంటుందేమో అనుకున్నాం. కాని ఆ ఊసే లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడో బ్జడెట్ ప్రవేశ పెడుతుందని అన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు. రైతు భరోసా ఇస్తున్నాం. రైతుల అకౌంట్లో పడుతుందో, లేదో నాకు తెలియదని రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి , తులం బంగారం ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదు. ఒకే ఇంట్లో ఇద్దరికి పించన్లు ఇస్తామని చెప్పారు. యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని అన్నారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి యువకులను రెచ్చగొట్టారని ఆరోపించారు.

# 5,500కు పైగా విమానాలు రద్దు చేశాం

### పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో నిర్ణయం

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



**న్యూఢిల్లీ, మార్చి16:** ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అగ్రరాజ్య స్థావరాలపై దాడుల పేరిట ఈ ప్రాంతంలోని దేశాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి ఇప్పటి వరకు 5,500కు పైగా విమానాలు రద్దయినట్లు పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో వెల్లడించారు. ఇందులో భారత విమానయాన సంస్థలకు చెందిన 4,335, విదేశీ సంస్థలకు చెందిన 1,187 విమానాలు ఉన్నాయని తెలిపారు. పశ్చిమాసియాలో గగనతలం మూసివేతల కారణంగా ఈమేరకు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ప్రస్తుత సంక్షోభ సమయంలో విమానయాన కార్యకలాపాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. పౌర విమానయానశాఖ, డీజీసీఏలు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. అవకాశం లభించినప్పుడల్లా విమానాలు నడుపుతున్నాం. ఇలా ఇప్పటి వరకు దాదాపు 2.19 లక్షల మందిని చేరవేశాం. ఇప్పటికీ కొన్ని గగనతలాలు మూసిఉన్నాయి. అవి అందుబాటులోకి వచ్చి, సురక్షిత పరిస్థితులు ఏర్పడినప్పుడే విమానాల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకోగలవని ప్రశ్నోత్తరాల సమయంలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానం ఇచ్చారు. గతేడాది డిసెంబరులో ఇండిగో విమానాలు పెద్దసంఖ్యలో రద్దయిన వ్యవహారంలో.. ప్రయాణికులకు ట్రావెల్ కూపన్ల రూపంలో రూ.163.92 కోట్ల మేర పరిహారం ఇప్పటికే అందినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రయాణికులకు మరింత పరిహారం చెల్లించేలా విమానయాన సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.

# నార్సింగిలో దారుణం


### ఆరేళ్ల బాలికపై కామాంధుడి అత్యాచారం.. హత్య



**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో దారుణం చోటుచేసుకుంది. ఓ కామాంధుడు.. ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశాడు. చాక్లెట్ ఇప్పిస్తానంటూ బాలికను నమ్మించి అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. చిన్నారి ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో రాత్రి 10 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో బాలికను కామాంధుడు తీసుకెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుండెల్ని పిండేసే ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మానవత్వం అనే విషయాన్ని మంట కలుపుతూ కేవలం ఆరేళ్ల వయసున్న ఓ చిన్నారిపై అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం మేరకు నార్సింగిలో నివసించే ఆరేళ్ల బాలిక ఆదివారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటూ ఉంది. అయితే ఉనట్లుంది కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్నారి అదృశ్యంపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాధితురాలి ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి బాలికకు చాక్లెట్ ఇప్పిస్తానని నమ్మించి, తన వెంట తీసుకువెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. ఈ ఆధారాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి, కొద్దిసేపటికే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో బాలికపై లైంగిక దాడికి పాల్పడి, ఆపై ఎక్కడ దొరికిపోతానో అన్న భయంతో ఆమెను దారుణంగా హత్య చేసినట్లు తెలిపాడు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
మంగళవారం17 మార్చి 2026
quicktodaynews.com


## పట్టుబడిన వాహనాల వేలం



**తొర్రూరు మార్చి 16(క్విక్ టుడే న్యూస్)**

గుడుంబా తయారీకి సంబంధించిన కేసులో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 18న వేలం వేయనున్నట్లు తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపారు. సోమవారం ఆయన శ్రీ అశోక్ మాట్లాడుతూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు మంగళవారం ఉదయం 8 గంటలకు వేలం వేస్తామని తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి కిరణ్ సమక్షంలో వేలం వేస్తామని, ఈ వేళలో ఆసక్తి కలిగిన వారు ముందస్తుగా 50 శాతం ధరావతు చెల్లించి అర్హత కలిగిన గుర్తింపు పత్రాలతో వేలంలో పాల్గొనాలని అన్నారు.

## టెంట్ హౌస్ ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి



**నార్కెట్ పల్లి, మార్చి 16(క్విక్ టుడే న్యూస్ ):**

నార్కెట్ పల్లి పట్టణం లో సోమవారం నాడు పాలకూరి రమేష్ గౌడ్ .శ్రీ రామాంజనేయ టెంట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలోనార్కెట్ పల్లి సర్పంచ్ జెర్రిపోతుల భరత్ గౌడ్ .ఉపసర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, 1 వ వార్డ్ నెంబర్ వడ్డేగోని రామలింగం గౌడ్, 4 వ వార్డ్ మెంబెర్ ఐలయ్య ,7 వ వార్డ్ మెంబెర్ జిల్లా మహేష్ , 5 వ వార్డ్ మెంబెర్ మంద గిరి, బషీర్ , పుల్లంల యాదగిరి గౌడ్, అయితా రాజు వెంకన్న, రవి, పలువురు నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**నార్కెట్ పల్లి, మార్చి 16(క్విక్ టుడే న్యూస్ ):**

నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కార్మికులతో మాట్లాడి, పనులు సక్రమంగ, వేగంగా, పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేశారు.గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఈ పనులను చేపట్టామని సర్పంచ్ ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పనులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు,స్థానిక ప్రజలు,పాల్గొన్నారు.



## వానరానికి అంత్యక్రియలు

**నార్కట్ పల్లి, మార్చి 16 ( క్విక్ టుడే న్యూస్ ):**

పెరిక కొండారం నుండి ఊట్కూరు రోడ్డు మార్గంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వానరం మృతి చెందింది. అటుగా ఆటోలో వెళుతున్న నార్కట్ పల్లి ఓ బి సి మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్ వారి కుటుంబ సభ్యులతో కలిసి వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆహారం కోసం రోడ్లపై సంచరించే మూగజీవాలను గమనిస్తూ వాహనాల నడపాలని, ఆయన కోరుతున్నారు.



## నిరుద్యోగ ఎస్సి యువతకు ద్విచక్రవాహనాలు

### రంగారెడ్డి కలెక్టర్ సీ నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 16, (క్విక్ టుడే న్యూస్) :

ఎస్సి కార్యాచరణ 2025-26ను రంగారెడి కలెక్టర్ సి నారాయణరెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ పథకం ద్వారా షెడ్యూల్డ్ క్యాస్ట్ నిరుద్యోగ యువతీ, యువకులకు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, రైతుల కోసం వ్యవసాయ పథకం కింద సోలార్ పంపు సెట్లు ఇవ్వనున్నట్లు కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**అవసరమైన ధ్రువీకరణ పత్రాలు...**

ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ప్రభుత్వం జారీ చేసిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్, ఆన్లైన్ సంస్థలైన స్విగ్గి, జోమటో, ఉబర్, ర్యాపిడో లో పని చేసే గిగ్ కార్మికులు సంబంధిత సర్టిఫికెట్ లు సమర్పించాలి. సోలార్ పంప్ సెట్ కావాల్సిన రైతులు కనీసం రెండెకరాల పట్టా పాస్ పుస్తకం కలిగి ఉండాలి. బోర్ వెల్, నీటి లభ్యత నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుంచి ధ్రువీకరణ పత్రం పొందిఉండాలి. అర్హత ఉన్న అభ్యర్థులు ఈ నెల్ 17వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ష్ట్రజూం:ే//స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ శీఎఎం పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలి.

## సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

**తొర్రూరు మార్చి 16(క్విక్ టుడే న్యూస్)**

సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, రోడ్డు భద్రతలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు. మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో ఎంజెపి బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) క్యాంపులో భాగంగా 5వ రోజు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాలు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్






నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావదన్నారు.అనంతరం వైద్యాధికారి డాక్టర్ నందన దేవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎస్సై ఉపేందర్, నాంచారి మదూరు సర్పంచ్ బంగారు రమేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ హరి ప్రసాద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, అధ్యాపకులు,వలంటీర్లు పాల్గొన్నారు.

## ఎం.జీ.యులో ఎస్ఎఫ్ఐ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**ఎం.జీ.యులో ఎస్ఎఫ్ఐ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ**

**నార్కట్ పల్లి,మార్చి 16,(క్విక్ టుడే న్యూస్ ):**

మార్చి 17న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులు కర్రెమ్ రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల సాధన కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం మరియు వాటి పరిష్కారం కోసం పోరాటాన్ని బలపరచడమే ఈ కన్వెన్షన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో విద్యా వ్యవస్థ పలు సమస్యలతో సతమతమవుతోందని ఆయన అన్నారు. ఫీజుల పెంపు, హాస్టల్ సౌకర్యాల లోపం, మెస్ చార్జీల పెరుగుదల, ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులు, సరైన గ్రంథాలయాలు మరియు ప్రయోగశాలల లేమి వంటి సమస్యలు విద్యార్థులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉన్నత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి



సంఘాలు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మార్చి 17న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల ఐక్యతతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని విద్యార్థులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ నాయకులు సంపత్, సౌమ్య అమూల్య, స్వాతిక,తదితరులు పాల్గొన్నారు

## బెల్ట్ షాపులు మూసేయాలి...

**గ్రామ సభలో తీర్మానం..**

**డంప్ యాడ్ కు స్థలం కేటాయించాలి...**

**స్థలం కేటాయించకపోతే తాహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తాం...**

**సర్పంచ్ వెంకటేశ్వర్లు...**

**శివ్వంపేట, మార్చ్ 16 (క్విక్ టు డే న్యూస్):**

బెల్ట్ షాపులను తొలగించాలని మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామసభలో గ్రామస్తులు గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ అధ్యక్షతన గ్రామ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఇండ్ల నుంచి సేకరించిన చెత్తను డంపు చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది అని మేజర్ పంచాయతీలో ప్రభుత్వ భూమి కొరత కారణంగా పూర్తిస్థాయిలో చెత్త సేకరణ నిలిచిపోతుంది.డంప్ యార్డ్ లేకపోవడంతో చెత్త సేకరణ జరగక పారిశుద్ధ్య లోపం ఏర్పడే ఆస్కారం ఉందని, దీంతో గ్రామ ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీకి డంపింగ్ యార్డ్ స్థలం కేటాయించాలని, వివాదం లేని ప్రభుత్వ భూమి కేటాయించగలరని శివ్వంపేట ఎమ్మార్వో కమలాద్రి చారి కి వినతి పత్రం సమర్పించినామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్డిఓ దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు. స్థలం కేటాయించకపోతే తాహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని అన్నారు. అలాగే బెల్ట్ షాపులు తొలగించాలని, ఆర్ఎంపీ డాక్టర్లు స్థానికంగా ఉండాలని, పలు అభివృద్ధి అంశాలపై గ్రామ సభలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మియ్యడి ముత్యాలు, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, కొవ్వూరి యాదగిరి,శేరిపల్లి నరేష్, కిషన్, అధికారులు,గ్రామస్తులు జంగం వెంకటేష్, ముద్దగళ్ళ లక్ష్మినరసయ్య, ఇసుగారి అరుణ్, దాన బోయిన కృష్ణ, ఇసారాపురాజు, బిజిలిపూర్ సత్తయ్య, తదితరులు ఉన్నారు.



## వైద్యం కోసం వచ్చిన వారికి అన్న ప్రసాద వితరణ

**మానవత్వాన్ని చాటుకున్న చక్రాల బాలరాజు**

**జనగామ, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**

చాయ్ బిస్కెట్ టీ షాప్ ప్రొపరేటర్ చక్రాల బాలరాజు మానవతా దృక్పథంతో జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు అన్న ప్రసాద వితరణ నిరుపేదలకు చక్రాల బాలరాజు కి మరియు కుటుంబ సభ్యులకి స్నేహితులకి అమ్మ పౌండేషన్ టీం తరుపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి పండుగ నరేష్ బింగి నరసింహులు, గుగులోత్ ప్రభాకర్ ఎండి అఫ్రోజ్, ఎండి యాకూబ్,కొయ్యడ విశ్వ, తదితరులు పాల్గొన్నారు.



## జనగామలో ఘనంగా 20వ వార్డు కౌన్సిలర్ దంపతుల వివాహ వార్షికోత్సవం



**జనగామ, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ నేతృత్వంలో 20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి దావేర రమ - రాజు వివాహ వార్షికోత్సవ వేడుకలో వైస్ చైర్మన్ భూష పర్వతాలు ఆధ్వర్యంలో కౌన్సిలర్ దంపతులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు మరియు పార్టీ సభ్యులు పార్టీ శ్రేణులందరూ కలిసి కౌన్సిలర్ దంపతులు నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షించారు.

## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత




**వేములపల్లి, మార్చి 16(క్విక్ టుడే )**

మొల్కపట్నం గ్రామానికి చెందిన జెర్రిపోతుల హుసేనమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వేములపల్లి మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి మృతిరాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ వారి కుటుంబానికి “ఐదు వేయిల రూపాయలు “అందివడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొనడం జరిగింది.ద

# మోదీకి జగన్ దాసోహం

### కొర్లకోట రచ్చబండ కార్యక్రమంలో షర్మిల



**ఆమదాలవలస, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**



ప్రధాని నరేంద్ర మోదీకి వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి బానిసగా మారారని పీసీసీ చీఫ్ వై.ఎస్. షర్మిల అన్నారు. ఆముదాలవలస నియోజకవర్గం, కొర్లకోట గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జెడీ శీలం, కిల్లి కృపారాణి, శ్రీకాకుళం జిల్లా సీపీసీ అధ్యక్షులు సనపల అన్నాజీరావుతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా యాప్ విధానాన్ని రద్దు చేయాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి

### బెల్లంకొండ సత్యనారాయణ

**నడిగూడెం, మార్చి16**

మండల కేంద్రంలో గలసిపిఎం పార్టీ కార్యాలయంలొ సోమవారం మండల కమిటీ సమావేశం కోరట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వే శంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న యూరియా యఫ్ ని రద్దు చేసి పాత పద్ధతిలో రైతులకు సరిపడా యూరియా సప్లై చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాప్ విధానము రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు యాప్ విధానం పై అవగాహన లేక నష్టపోతున్నారన్నారు. ఈ సమావేశంలో రేకతిరుపయ్య,బీరవల్లి సుధాకర్ రెడ్డి,బెల్లంకొండ హనుమయ్య,మల్లెల ఎంకన్న ఎస్కే సైదా హుస్సేన్, ఎస్కే మస్తాన్, సంపత్ పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టిన డిఎల్పిఓ యాదయ్య

**శివ్వంపేట, మార్చ్ 16 (క్విక్ టు డే న్యూస్):**

శివ్వంపేట మండలం గూడూరులో ఒకటవ వార్డులో పోటీ చేసిన అభ్యర్థి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించి సోమవారం విచారణ చేపట్టారు. తూప్రాన్ డిఎల్పిఓ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో బీఆర్ఎస్ తరపున శ్రీకాంత్ పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ తరపున యాదగిరి యాదవ్ పోటీ చేసి గెలుపొందాడు. అయితే, యాదగిరి యాదవ్ సివిల్ కాంట్రాక్టర్ గా విధులు నిర్వహిస్తూనే గూడూరు గ్రామపంచాయతీకి ఒకటో వార్డు సభ్యునిగా పోటీ చేశాడు. దీంతో ఓటమి చెందిన అభ్యర్థి శ్రీకాంత్ కాంట్రాక్టర్గా పనిచేస్తున్న యాదగిరి యాదవ్ ను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఫిర్యాదు చేశాడు. దీంతో స్పందించిన అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఇదే విషయమై డిఎల్పిఓ యాదయ్య వివరణ కోరగా గూడూరు ఒకటవ వార్డు సభ్యుని గా గెలుపొంది యాదయ్య యాదవ్ పైవిచారణ కొనసాగుతుందని, పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని డిఎల్పి యాదయ్య సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు.

**ఫిర్యాదు దారునికి బెదిరింపులు:-**

సివిల్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న యాదగిరి యాదవ్ పై శ్రీకాంత్ ఫిర్యాదు చేయడంతో, యాదగిరి యాదవ్ తో పాటు అతని అనుచరులు కక్షగట్టి, శ్రీకాంత్ దారి మధ్యలో దొరికించుకొని మాపైనే కంప్లైంట్ చేస్తావా, నీ అంతు చూస్తాం, చంపేస్తాం అని



బెదిరించారు. దీంతో శ్రీకాంత్ యాదగిరి యాదవ్ వల్ల తనకు ప్రాణభయం ఉందని, తనకు రక్షణ కల్పించడంతోపాటు, అక్రమ మార్గంలో గెలుపొందిన యాదగిరి యాదవ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## వెన్నెలపాలెం గ్రామ పంచాయతీకి

# జాతీయ స్థాయిలో గుర్తింపు

### ‘సుపోసిత్ గ్రామ పంచాయతీ అభియాన్’లో ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రథమ స్థానం

### గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు అసాధారణ ప్రతిభకు నిదర్శనం

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామపంచాయతీ జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుని ఉత్తరాంధ్రకు గర్వకారణంగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘సుపోసిత్ గ్రామపంచాయతీ అభియాన్’లో ఈ పంచాయతీ అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి ప్రత్యేక గుర్తింపు సాధించింది. ఈ విజయానికి వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు నాయకత్వం ప్రధాన కారణంగా నిలిచింది. గ్రామాభివృద్ధిపై ఆయన చూపిన దార్శనికత, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మరియు చిత్తశుద్ధితో చేసిన కృషి ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా లభించని జాతీయ గుర్తింపు, అప్పారావు సారథ్యంలో సాధ్యమవడం విశేషంగా భావిస్తున్నారు. కేవలం మౌలిక వసతుల అభివృద్ధికే పరిమితం కాకుండా గ్రామంలోని చిన్నారులు, గర్భిణీలు మరియు బాలింతల



ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఈ విజయానికి ప్రధాన కారణమైంది. అంగన్వాడీ వ్యవస్థను పటిష్టం చేసి, పోషకాహార లోపాన్ని తగ్గించే దిశగా సమర్థవంతమైన చర్యలు తీసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గ్రామంలో పోషకాహార కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంతో వెన్నెలపాలెం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచింది. ఈ అద్భుత విజయానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.1 లక్ష నగదు బహుమతిని ప్రకటించింది. వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర మంత్రి చేతుల మీదుగా సర్పంచ్ వెన్నెల అప్పారావుతో పాటు క్షేత్రస్థాయిలో సేవలందించిన అంగన్వాడీ కార్యకర్తకు ఈ అవార్డు అందజేయనున్నారు. మారుమూల గ్రామమైన వెన్నెలపాలెం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గ్రామస్థుల్లో ఆనందాన్ని నింపింది. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. పాలకవర్గం కృషిని, సర్పంచ్ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. వెన్నెలపాలెం సాధించిన ఈ విజయంతో మరిన్ని గ్రామపంచాయతీలు


# ఈగల్ ముసుగులో పోలీస్ డాగ్‌లు

### పరవాడ పోలీస్ స్టేషన్‌పై సంచలన ఆరోపణలు

### మండిపడుతున్న ప్రజలు, ఫిర్యాదుదారులు

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో ఉన్న పోలీస్ స్టేషన్ పని తీరు ప్రస్తుతం తీవ్ర విమర్శలకు గురవుతోంది. ప్రజల రక్షణ కోసం ఉండాల్సిన పోలీస్ వ్యవస్థ, కొంతమంది అధికారుల ప్రవర్తన వల్ల “ఈగల్ ముసుగులో పోలీస్ డాగ్‌లా మారిపోయింది” అంటూ గ్రామస్థులుఫిర్యాదారులు మండిపడుతున్నారు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న పోలీస్ అధికారులు, అదే చట్టాన్ని ఆయుధంగా మార్చుకుని నిరపరాధులను వేధిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. చట్టానికి గంతులు కట్టేసిన ఈగల్ డాగ్ లు. చిన్న చిన్న గ్రామీణ వివాదాలను సైతం పెద్ద సమస్యలుగా మలుస్తూ, కొందరిని లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బలమైన వాడైతే మా వాడే వదిలేయండి! పేదోడి స్థానం కంటతడి కటకటాలు ఇంకా మాటల్లో చెప్పాలంటే “పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయడానికి వెళ్లినప్పుడు న్యాయం దొరకడం లేదు. బదులుగా ఒత్తిళ్లు, బెదిరింపులు మాత్రమే ఎదురవుతున్నాయి” అని బాధితులు వా ఇంకా పోతున్నారు. కొంతమంది అధికారులు తమ అధికారాన్ని ప్రదర్శించడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని గ్రామస్థులు



ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పరవాడ గ్రామ ప్రజలు పోలీస్ స్టేషన్‌కి వెళ్లాలా? లేక దూరంగా ఉండాలా? అనే పరిస్థితి ఏర్పడింది. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన పోలీస్ వ్యవస్థపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని వెంటనే విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మళ్లీ నమ్మకం వస్తుందని వారు స్పష్టం చేస్తున్నారు. ప్రజల రక్షణ కోసం ఉన్న పోలీస్ వ్యవస్థ ప్రజలకే భయం కలిగించేలా మారితే, అది సమాజానికి ఎంత ప్రమాదకరమో పరవాడ ఘటన స్పష్టంగా చూపిస్తోంది.

# ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

### వేములపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పెదమాం భరత్

**వేములపల్లి, మార్చి 16(క్విక్ టుడే )**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు పర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు పెదమాం భరత్ ఆధ్వర్యంలో సోమవారం వేములపల్లి మండల తహసిల్దార్ హేమలత కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఆరు గ్యారెంటీలు 450 హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు గ్యారంటీలు అమలు చేయకుండా రెండు సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తుంది అని ఇప్పటికైనా ఈ బడ్జెట్లో వృద్ధులకు వితంతువులకు 4000,వికలాంగులకు6000 పెన్షన్లు పెంచాలని, విద్యార్థులకు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ సక్రమంగా అమలు చేయాలని,మహిళా విద్యార్థులకు స్కూటీలు ఇవ్వాలని, మహిళలకు 2500 రూపాయలు నెలకు అందివ్వాలని,కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు 15 వేల రూపాయలు చెల్లించాలని , రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతుబంధు క్రింద ఎకరాకు 15 వేల రూపాయలకు పెంచాలని, దళిత బంధు కింద 15 లక్షల రూపాయలు అందివ్వాలని, భూమి లేని పేదలకు భూ పంపిణీ చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని,ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇవ్వాలని ఇలా ఎన్నో ఎన్నో రకాల హామీలకు బడ్జెట్లో బడ్జెట్ కేటాయించాలని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జవ్వాజి సత్యనారాయణ,చల్లమల్ల సీతారాం రెడ్డి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, మండల ఉపాధ్యక్షులు లేకీ రెడ్డి ప్రసాద్ రెడ్డి, నిమ్మన గొట్టి మహేష్, మండల పార్టీ నాయకులు ఇరుగు దిండ్ల నరేష్,కోల చంద్రయ్య, నక్క రామకృష్ణ, ఆలకుంట్ల మధు, దుండిగాల రేణుక, పాలడుగు శంకర్, రమేష్, సతీష్,శివ, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487
# క్విక్ టుడే QUICK TODAY
మంగళవారం17 మార్చి 2026 quicktodaynews.com


## బోనకల్‌లో "కొండ " గ్రేట్

**పనిచేసే వ్యక్తికి ప్రజలు పట్టం కట్టారు**

**కమ్యూనిస్టు భావాలు ఉన్న వ్యక్తిగా " కొండ" గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడు**

**కమ్యూనిస్టులకు పదవులు ముఖ్యం కాదు ప్రజల అభివృద్ధి ముఖ్యం**

**"కొండ" లాంటి వ్యక్తి బోనకల్ గ్రామానికి అవసరం**

**సిపిఐ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



**బోనకల్, మార్చి 16**

మండల కేంద్రంలో తూము ప్రకాష్ రావు భవన్ (సిపిఐ పార్టీ కార్యాలయం) ప్రారంభోత్సవానికి ఆదివారం కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రారంభోత్సవ అనంతరం కూనంనేని మాట్లాడుతూ... బోనకల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బానోతు కొండ సతీమణి బానోతు జ్యోతి అఖండ మెజారిటీతో గెలుపొందడం చాలా గర్వకారణమని, ఆ గెలుపు అందరికీ సాధ్యం కాదని ఏది ఏమైనా బోనకల్ లో "కొండ" చాలా గ్రేట్ అని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కొండాకు ప్రశంసల వర్షం కురిపించారు. గ్రామంలో మొత్తం 3768 ఓట్లు ఉండగా అందులో 3392 ఓట్లు పోలవగా దగ్గర దగ్గర 2200 ఓట్లు బానోతు జ్యోతి కి పోలవడం చాలా గర్వకారణం అని సర్పంచ్ అభ్యర్థిగా బానోతు కొండ సతీమణి బానోతు జ్యోతి 963 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అంత భారీ మెజారిటీ గెలుపు ఎవరికి సాధ్యం కాదని అది కొండ ఒక్కడికే సాధ్యమైందని అన్నారు. ఎందుకంటే ప్రజలు పనిచేసే వారికి ఓట్లు వేస్తారు తప్ప పని చెయ్యని వారికి ఓట్లు వేయరని అన్నారు. గతంలో బానోతు కొండ జడ్పిటిసిగా ఉన్నప్పుడు మండలంలో అనేక అభివృద్ధి పనులు చేయించారని ఆ విషయం నా దృష్టికి వచ్చిందని అన్నారు. బానోతు కొండ గతంలో కమ్యూనిస్టుగా ఉన్నప్పుడే జడ్పిటిసి పదవిలో ఉండి అభివృద్ధి పనులు చేశారని, కమ్యూనిస్టు భావాలు ఉన్న వ్యక్తిగా బోనకల్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడని, అందుకే బానోతు కొండ సతీమణి బానోతు జ్యోతి కి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బోనకల్ ప్రజలు పట్టం కట్టారన్నారు. గతంలో బానోతు కొండ జెడ్పిటిసి గా ఉండి జిల్లా పరిషత్ లో ప్రజా సమస్యలపై పోరాడిన విషయం నాకు తెలుసు అన్నారు. నాడు జడ్పిటిసి గా ఉన్నప్పటి నుంచి బానోతు కొండ తనకు తెలుసు అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి కొండ అంటూ అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామంలో అభివృద్ధి పనులు చేయిస్తాడన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా గ్రామంలో అభివృద్ధి పనులను ముమ్మరంగా చేయిస్తున్నాడని అన్నారు. ఎప్పుడైనా కమ్యూనిస్టులు పదవుల కోసం పని చేయరని, ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తారని అన్నారు. కమ్యూనిస్టులకు పదవులు ముఖ్యం కాదని ప్రజల శ్రేయస్సు ముఖ్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఏది ఏమైనా బోనకల్ గ్రామానికి బానోత్ కొండా లాంటి వ్యక్తి ప్రజలకు చాలా అవసరం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సంక్షేమం, భక్తి భావం రంజాన్ ఉపవాస దీక్షల సారాంశం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు**





**పెన్ పహాడ్, మార్చి 16**

రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే ఉపాసదీక్షలు సకల జనుల సంక్షేమం అదేవిధంగా భక్తి భావాన్ని పెంపొందించుకోవడం కోసమే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు . సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ సయ్యద్ తన నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగాసయ్యద్ ప్రతి ఏటా ఇలా అందరినీ కలిపి విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నాడు. రంజాన్ ఉపవాస దీక్షలు క్రమశిక్షణను, తోటివారికి సహాయం చేయాలనే తత్వాన్ని నేర్పుతాయి" అని పేర్కొన్నారు. ఎస్సై కస్తాల గోపి కృష్ణ మాట్లాడుతూ ఇఫ్తార్ వంటి పవిత్రమైన కార్యక్రమాలు సమాజంలో ఒకరిపట్ల ఒకరికి సోదరభావాన్ని పెంపొందిస్తూ మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయనీ, ముస్లిం సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ సర్పంచ్ వగ్గు రవి మాట్లాడుతూ షేక్ సయ్యద్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ముస్లిం మత పెద్దలు ఇమామ్ సాహెబ్, మొగల్ సాబ్ తదితరుల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధంతో ఆగిపోయిన అరటి ఎగుమతులు

### ఆదుకోవాలంటూ అరటి రైతుల ఆందోళన

**అనంతపురం, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**



గిట్టుబాటు ధరల కోసం అరటి రైతులు రోడ్డెక్కారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా అరటి ఎగుమతులు నిలిచిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం అరటి రైతులు తమను ఆదుకోవాలని గెలలు పట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. తొలుత అరటి గెలలను తలపై పెట్టుకొని నగరంలో ప్రదర్శనగా వచ్చారు. ఆ తర్వాత కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద ఆందోళనకు దిగారు. పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు 18,600 హెక్టార్లల్లో అరటి తోటలు సాగు చేశారన్నారు. ఎకరాకు రూ.లక్షకుపైగా అప్పు చేసి పెట్టుబడి పెట్టారన్నారు. తాజాగా 6600 హెక్టార్లల్లో అరటి పంట కోతకు వచ్చిందని వివరించారు. దీనికి తోడు వ్యాపారులు కొనడానికి ముందుకు రాలేదని, తోటల్లోనే అరటి గెలలు మాగి పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు వారాల కిందట టన్ను రూ.15వేలు ఉంటే.. ఇప్పుడు రూ.5వేల నుంచి రూ.7వేలకు ధర పడిపోయిందన్నారు. సత్వరమే ప్రభుత్వమే టన్నుకు రూ.15వేలు ప్రకారం కొనాలని డిమాండ్ చేశారు. అరటి కాయలను పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విశ్వవిద్యాలయాలు, గురుకులాలకు ప్రభుత్వమే సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం రైతు సంఘం నాయకులు జేసీ విష్ణుచరణ్‌కు వినతి పత్రం అందజేశారు.

# సీఎం రేవంత్ అసమర్థుడు

### నీటి వాటాలను కోల్పోతున్నాం: హరీష్ రావు

**హైదరాబాద్, మార్చి16 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ప్రతిసారి ఎత్తిచూపుతున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదావరి, కృష్ణా జలాల హక్కుల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తెదేపా చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీడబ్ల్యూసీ విటింగ్‌కు వెళ్లటం లేదంటూనే.. ఏపీ డిమాండ్లకు సంతకం చేసి వస్తున్నారని విమర్శించారు.ఇటీవల జరిగిన సీడబ్ల్యూసీ విటింగ్ అజెండా మొదటి అంశం... పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు. అజెండాలో నల్లమల సాగర్ లేకపోతేనే విటింగ్‌కు వస్తామని చెప్పి, తర్వాత వెళ్లిపోయి తెలంగాణను మోసం చేశారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీయే జరగలేదని సీడబ్ల్యూసీ సమావేశంలో జీఆరఎంబీ చెప్పింది. జలాల పంపిణీ జరగలేదని జీఆరఎంబీ ఎలా చెబుతుంది? గోదావరిలో నీటి కేటాయింపులు జరగకపోతే.. ప్రాజెకుటలకు అనుమతి ఎలా ఇస్తున్నారని అన్నారు. గోదావరి బేసిన్‌లో వివిధ రాష్ట్రాలు చేపట్టిన 76 ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇచ్చారు? సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోందని హరీశ్‌రావు విమర్శించారు.



# తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు శుభాకాంక్షలు

**గవర్నర్ ను కలిసే అదృష్టం నాకు లభించింది..ఆయన దయతో తన విలువైన సమయం.**

**దాదాపు అరగంట సేపు ముఖ్యమైన ప్రజా, జాతీయ సమస్యలపై చర్చ.**

**తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న భూకబ్జా మాఫియాలను అరికట్టలి.**

**రాజ్యసభ సభ్యులు రాగ కృష్ణయ్య తనయుడు డాక్టర్. ర్యాగ అరుణ్ కుమార్.**



**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 16,**

సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ని మర్యాద పూర్వకంగా కలిసే అదృష్టం నాకు లభించింది. ఆయన దయతో తన విలువైన సమయంలో దాదాపు అరగంట సేపు ముఖ్యమైన ప్రజా, జాతీయ సమస్యలపై చర్చించడానికి వెచ్చించారు. సమావేశంలో, అవినీతి రహిత తెలంగాణ కోసం కృషి చేయవలసిన అవసరం గురించి నేను మాట్లాడాను. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న భూకబ్జా మాఫియాలను అరికట్టడం యొక్క ప్రాముఖ్యతను గట్టిగా నొక్కి చెప్పారు. బంగ్లాదేశ్ హిందూ సమాజంసాంస్కృతిక మారణహోమాన్ని ఎదుర్కొంటుందని, వారికి ఎక్కువ శ్రద్ధ, మద్దతు, రక్షణ అవసరమని హైలైట్ చేస్తూ, హిందువులు ఎదుర్కొంటున్న కొనసాగుతున్న మారణ హోమం, హింస యొక్క తీవ్రమైన అంశాన్ని కూడా తెలియజేశారు. ఈ ముఖ్యమైన ఆందోళనలను ఓపికగా విన్నందుకు ఆయన అభిప్రాయాలను తెలియ తెలియజేసిన రాజ్యసభ సభ్యులు రాగ కృష్ణయ్య తనయుడు డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# జనగణన 2027 పకడ్బందీగా నిర్వహించాలి


### తొలిదశ హౌస్ లిస్టింగ్ శిక్షణను ప్రారంభించిన అదనపు కలెక్టర్

### దేశాభివృద్ధి ప్రణాళికలకు గణాంకాలే కీలకం : జే. అరుణశ్రీ

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 16**

జిల్లాలో జనగణన 2027 కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన తొలిదశ కింద చేపట్టనున్న 'హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్'పై అధికారులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్చి 16 నుండి 18 వరకు జరిగే ఈ శిక్షణలో డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనలో ఈ గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితిగతులను ఈ దశలో నమోదు చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఫీల్డ్ స్థాయిలో ఎటువంటి తప్పులు జరగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలన్నా, అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించాలన్నా ఖచ్చితమైన సమాచారం అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, మండల, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ కు

# ఆస్కార్ పురస్కారాల పంట

### ఏకంగా ఆరు ఆస్కార్ అవార్డులు ప్రదానం



ఉత్తమ దర్శకుడు - పాల్ థామస్ ఆండర్సన్ (వన్

కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు ’ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హౌన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.



ఉత్తమ నటుడు: మైఖేల్ బి జోర్డాన్ (సిన్నర్స్)


ఉత్తమ సహాయ నటుడు
- సీన్ పెన్ (వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్)



ఉత్తమ నటి - జెస్సీ బక్లీ (హామ్నెట్)


- ఉత్తమ చిత్రం – వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్
- ఉత్తమ నటుడు: మైఖేల్ బి జోర్డాన్ (సిన్నర్స్)
- ఉత్తమ నటి – జెస్సీ బక్లీ (హామ్నెట్)
- ఉత్తమ దర్శకుడు – పాల్ థామస్ ఆండర్సన్ (వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్)
- ఉత్తమ సహాయ నటుడు – సీన్ పెన్ (వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్)
- ఉత్తమ సహాయ నటి – ఎమీ మాడిగన్ (వెపన్స్)
- ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ – కెపాప్ డిమాన్ హంటర్స్
- ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్– ది గర్ల్ హు క్రైడ్ పెరల్స్

## ఆస్కార్‌లో మెరిసిన
# ఈషా అంబానీ



సినీ రంగ ప్రతిష్టాత్మక వేడుక ’ఆస్కార్ 2026’ అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయ ఈషా అంబానీ సందడి చేశారు. వింటేజ్ వాలెంటినో గౌన్‌లో రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన భర్త ఆనంద్ పిరమాల్‌తో కలిసి ఈషా అంబానీ ఆస్కార్ వేడుకకు హాజరయ్యారు. ఈషా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఈవెంట్‌కు ముందు ఈషా అంబానీ అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ మ్యూజియంతో నీతా ముకేశ్ అంబానీ కల్చర్ సెంటర్ కలిసి పనిచేసే అంశాన్ని ఆమె చర్చించినట్లు సమాచారం. భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించడంతో పాటు ఇండియన్ సినిమాకు మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈషా అంబానీ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆస్కార్ అవార్డుల కార్యక్రమంలో ఈషా పాల్గొనడం ఇదే తొలిసారి. ఆ మధ్య ఈమె మెట్ గాలాలో సందడి చేసిన సంగతి తెలిసిందే

## ఆస్కార్‌లో ధర్మేంద్ర, కోటలకు నివాళి



అద్భుతమైన నటనతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. గతేడాదిలో తుదిశ్వాస విడిచిన నటీనటులకు ఆస్కార్ నివాళులర్పించింది. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సినీరంగం కోసం కృషి చేసిన గొప్ప కళాకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో పాటు భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దిగ్గజాల పేర్లను అకాడమీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచింది. ఆస్కార్ వేడుక ప్రారంభంలో గతేడాది మరణించిన హాలీవుడ్ ప్రముఖులకు నివాళులర్పిస్తూ వీడియోను ప్రదర్శించారు. వారిని స్మరించుకుంటూ వారితో ఉన్న జ్ఞాపకాల గురించి కొందరు వేదికపై మాట్లాడారు. అయితే, ఆ వీడియోలో ధర్మేంద్రను చూపించకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. సమయాభావం వల్ల వీడియోలో కొందరినే చూపారని.. ఆ తర్వాత అందరి పేర్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని హాలీవుడ్ మీడియా పేర్కొంది. 89 ఏళ్ల వయసులో గతేడాది నవంబర్ 24న ధర్మేంద్ర తుదిశ్వాస విడిచారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక 40 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన కోట శ్రీనివాసరావు గతేడాది జులై 13న మరణించిన విషయం తెలిసిందే.






## అట్టహాసంగా ఉస్తాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్

### ప్రత్యేకమైన టీ షర్ట్‌తో హరీష్ శకర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ’ఉస్తాద్ భగత్ సింగ’ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రీ`రిలీజ్ వేడుక అభిమానుల మధ్య సందడిగా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో సినిమా విశేషాలతో పాటు దర్శకుడు హరీష్ శంకర్ ధరించిన ఒక ప్రత్యేకమైన షర్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. హరీష్ శంకర్ ధరించిన నల్లటి షర్ట్ కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, పవన్ కళ్యాణ్‌పై ఆయనకున్న అభిమానాన్ని ప్రతిబింబించింది. ఆ షర్ట్‌పై పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన ఐకానిక్ మేనరిజమ్స్‌తో పాటు ’గబ్బర్ సింగ’, ’ఉస్తాద్ భగత్ సింగ’ సినిమాలకు సంబంధించిన మాస్ పోస్టర్లు కళాత్మకంగా ముద్రించబడ్డాయి. ముఖ్యంగా షర్ట్ వెనుక భాగంలో పవన్ కళ్యాణ్ ఫోటోతో పాటు ఆయన సినిమాల్లోని పవర్‌ఫుల్ డైలాగులను గుర్తు చేసే గ్రాఫిక్స్ ఉండటం అభిమానులను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేకమైన షర్ట్ చూసిన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా స్పందిస్తున్నారు. హరీష్ శంకర్ తన సెటైల్‌తో పవర్ స్టార్ మాస్ మేనియాను కొత్తగా చూపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com